రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త: రాష్ట్రీయ ఇండియన్ మిలటరీ కాలేజ్ (ఆర్ఐఎంసి) డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) నందు 8వ తరగతిలో ప్రవేశానికి జూన్ 1వ తేదీన (ఆదివారం) పరీక్షలు ఎస్‌సిఇఆర్‌టి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఐ.విజయకుమారి పేర్కొన్నారు. జనవరి-2026టర్మ్‌నకు సంబంధించి తెలంగాణ ప్రాంత విద్యార్థులకు జూన్ 1వ తేదీ (ఆదివారం) పరీక్షలను డైరక్టర్ ఎస్‌సిఇఆర్‌టి వారి ఆధ్వర్యంలో జరుగనున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు సంపూర్ణ నోటిఫికేషన్ ఎస్‌సిఇఆర్‌టి వెబ్‌సైట్ ఎస్‌సిఇఆర్‌టి.తెలంగాణ.జిఒవి.ఇన్ నందు పరిశీలించుకుని దరఖాస్తులను ఆర్ఐఎంసి వెబ్‌సైట్‌నుంచిసేకరించి పూర్తి అప్లికేషన్ ఫారములను పూర్తిచేసి రెండుప్రతులలో ఎస్‌సిఇఆర్‌టి కార్యాలయంలో ఈనెల 31వ తేదీలోగా సమర్పించాలని ఆమె సూచించారు. అభ్యర్థులు దరఖాస్తులు ఫారములను పూర్తిచేసి కేవలం డైరెక్టర్ ఎస్‌సిఇఆర్‌టి, ఎల్‌బి స్టేడియం ఎదురుగా ఈ.గేట్ బషీరాబాగ్ హైదరాబాద్‌నందు సమర్పించాలని సూచించారు.

మాదిగల రిలే నిరహారదీక్షలకు బిఆర్ఎస్ మద్దతు

మొయినాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: మాదిగలకు అండగా బిఆర్ఎస్‌పార్టీ ఉంటుందని, మాదిగలకు, మాదిగ ఉపకులాలకు ఎస్సీ, రిజర్వేషన్‌లలో సమానవాటా పంచాలని, కాంగ్రెస్‌ప్రభుత్వం ఏసర్వేచేసినా, తప్పులతడకగా చూపిస్తుందని, బిసి కులగణనలోకూడా లోపాలున్నాయని అన్నారు. గురువారం మొయినాబాద్‌మండలంలో తహసీల్దార్‌కార్యాలయం ఎదుట గత మూడురోజులుగా ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండిగారి మహేందర్‌మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలకు మద్దతుగా బిఆఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రనాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు కలిసి దీక్ష శిబిరంలో కూర్చొని, దీక్షనిర్వహిస్తున్న మాదిగలకు మద్దతుగా దీక్ష కొనసాగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం చేతగానితనంవల్లే శమీమ్ అక్తర్ రిజర్వేషన్ నివేదికలో లోపాలున్నాయని, మందక్రిష్ణమాదిగ 30ఏళ్ళ పోరాటానికి కాంగ్రెస్‌ప్రభుత్వం విలువనియ్యలేదని, ఎంతోమంది మాదిగలు, వర్గీకరణ కొరకు అమరులయ్యారని, మందక్రిష్ణ ఉద్యమ ఫలితం వచ్చిందని సంతోషించేలోపే సిఎం వర్గీకరణ లెక్కలుతేల్చడంలో విఫలమయ్యారన్నారు.

గ్రామం పేరు మార్చాలని ఎంపికి వినతి


ఎంపి విశ్వేశ్వరరెడ్డిని కలిసిన నాయకులు

నవాబుపేట, మార్చి 13, ప్రభాతవార్త: మండలపరిధిలోని కొజ్జవనంపల్లిగ్రామం పేరును గేటువనంపల్లిగా మార్చాలని కోరుతూ గురువారం ఎంపి విశ్వేశ్వరరెడ్డికి మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం సమక్షంలో గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ రత్నం, బిజెపి నాయకుడు రాంచంద్రయ్యలు ఎంపి నివాసంలో వినతిపత్రాన్ని అందజేశారు. కొజ్జవనంపల్లిగా ఉచ్చరించడం కొంత ఇబ్బందిగా ఉంటుందని ఈనేపథ్యంలో గ్రామస్థుల కోరికమేరకు వాడుకలో ఉన్న గేటువనంపల్లిగా మార్పు చేయాలని వారు కోరారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రాన్ని అందజేశామని వారు ఈసందర్భంగా వారు గుర్తుచేశారు. ఎంపి ప్రత్యేక చొరవ తీసుకుని త్వరగతిన గ్రామంపేరు మార్చలని వెంటనే గెజిట్ విడుదల చేయాలని వారు ఎంపిని కోరారు.

స్పీకర్ దళితుడు కాబట్టే అవమానిస్తున్నారు

-షాద్‌నగర్ కాంగ్రెస్ దళితవిభాగం నేత జాంగారి రవి

స్పీకర్, షాద్‌నగర్ ఎమ్మెల్యేతో జాంగారి రవి

షాద్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త: స్పీకర్ దళితుడు అయినందుకే బిఆర్ఎస్ నేతలు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని షాద్‌నగర్ కాంగ్రెస్ దళితవిభాగం నేత జాంగారి రవి మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గురువారం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి స్పీకర్‌ను బెదిరించి, అవమానించేవిధంగా మాట్లాడడం సబబు కాదన్నారు. ఒకప్పుడు స్వార్థ ప్రయోజనాల కోసం గవర్నర్ నరసింహన్ కాళ్లు మొక్కినవాళ్లు, ఇప్పుడు అధికారాన్ని కోల్పోయాక ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం కృషి చేస్తుందని, కానీ బిఆర్ఎస్ మాత్రం వారిని అగౌరవపర్చడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. అత్యున్నత పదవుల్లో ఒకటైన స్పీకర్ పదవిని అవమానించడం ద్వారా వారు తమ అసలైన మనస్తత్వాన్ని బయటపెడుతున్నారని ఆరోపించారు.

బూత్‌స్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలు చేపడతాం

-అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వీడియో కాన్ఫరెన్సును తిలకిస్తున్న అదనపుకలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: బూతుస్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలుచేపడతామని అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. గురువారం ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఫారం 6,7,8 పెండింగ్, రాజకీయ పార్టీల సమావేశాలు, బూతుస్థాయి ఏజెంట్‌నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు మార్చి 19లోగా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి బూతుస్థాయి ఏజెంట్ల నియామకానికి చర్యలుచేపట్టాలని అధికారులకు సూచించారు. ఫారం 6, 7,8 పెండింగ్‌ల ం మార్చి 21లోపు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేహమత్ అలీలు తదితరులు పాల్గొన్నారు.

సిప్లాన్ పరిశ్రమను సందర్శించిన అధికారులు

సిప్లాన్ పరిశ్రమలో ఇన్చార్జితో మాట్లాడుతున్న అధికారులు

నందిగామ, మార్చి 12, ప్రభాతవార్త: నందిగామమండలం సిడితాండ గ్రామపంచాయతీ తాటిగడ్డ తండ గిరిజనరైతులు బుధవారం స్థానిక ఎంపిడివో సుమతి, ఎంపిఓ తేజసింగ్‌లకు వినతిపత్రం అందజేశారు. ప్రజల, జంతు, పశుపక్షాదుల ఆరోగ్యాలను దృష్టిలోపెట్టుకొని ఈపరిశ్రమను ఇక్కడినుండి తరలించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన అధికారులు సిప్లాన్ పరిశ్రమను సందర్శించి అక్కడి పరిస్థితులపై పరిశ్రమ ఇంచార్జ్ మల్లారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలో కాలుష్య నియంత్రణ పరికరాలను విధిగా అమర్చి, చర్యలను పాటించాలని, ప్రజలకు హానికలిగించే చర్యలకు ఉపక్రమిస్తే వేటుతప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్‌నాయక్, గిరిజనరైతులు ఆనంద్‌నాయక్, గణేష్‌నాయక్‌లతోపాటు పలువురు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా హోలీని జరుపుకోవాలి

-మద్యం దుకాణాలు మూసివేత: సిఐ

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త: శుక్రవారం హోలీపండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశరాం తెలిపారు. హోలీవేడుకల్లోభాగంగా బహిరంగప్రదేశాల్లో, ఇష్టంలేనివ్యక్తులపై, వాహనాలపై రంగునీళ్లు చల్లకూడదన్నారు. బైకులపై,కార్లల్లో గుంపులుగాతిరిగి శాంతిభ ద్రతలకు విఘాతం కల్గించకూడదని పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాలమేరకు హోలీ సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని ఆయన పేర్కొన్నారు.

రహదారులకు 'కడా' నిధులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 13, ప్రభాతవార్త: జిల్లాలో రహదారుల విస్తరణపనులు వేగవంతంగా సాగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో అధ్వాన్నంగా మారిన రహదారులు మెరుగుపడనున్నాయి. రోడ్ల మరమ్మతులు, డబ్లింగ్ పనులకు దండిగా నిధులు మంజూరు చేశారు. కొడంగల్ మాత్రమే కాకుండా తాండూరు, వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకూ నిధులు కేటాయిస్తున్నారు. వివిధ పథకాల నిధుతోపాటు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకింద 2024-25 ప్రణాళిక నిధులు రూ. 116.22 కోట్లను కొడంగల్, తాండూరు ప్రాంతాల రోడ్లకు మంజూరుచేశారు.కొడంగల్‌మండల రోడ్లతో పాటు రెండు జాతీయరహదారులను అనుసంధానం చేసే లింక్ రోడ్లకు నిధులు ఖర్చు చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంమీదుగా కర్ణాటకరాష్ట్రం సేడెం వెళ్లేందుకు రూ.106 కోట్లను మంజూరు చేశారు. ఇటీవల టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. సుమారు 40 కిలోమీటర్ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.యాలాలమండలం అగ్గనూర్‌నుంచి బషీరాబాద్ మండలకేంద్రానికి ఒకబిట్టు, బషీరాబాద్ నుంచి మైల్వార్ మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు మరోబిట్టును నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును తొలగించి నాణ్యతాయుతంగా 10 మీటర్ల రోడ్డు విస్తరణ పనులు చేపడతారు. రాయలసీమ కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారు.రెండువారాల్లో పనులు ప్రారంభించనున్నారు. మూడేండ్ల వ్యవధిలో పనులు పూర్తిచేస్తారు. మరో రెండేళ్ల పాటు రోడ్ల నిర్వహణ బాధ్యత కూడా కాంట్రాక్టర్ చేపట్టాలనే నిబంధనలు ఉన్నాయి. రోడ్లు భవనాలశాఖ పర్యవేక్షణలో పనులు చేపడతారు. ఈనిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పలుమార్లు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. చివరకు సాధించగలిగారు. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా రూ.106 కోట్ల పనులకు కార్యకర్తల సమక్షంలో శంకుస్థాపన చేయడం విశేషం.

గంట సేపట్లో సేడెం...

తాండూరునుంచి కర్ణాటకరాష్ట్రం సేడెం వెళ్లేందుకు ప్రస్తుతం రెండున్నర గంటల వ్యవధి పడుతుంది. చాలా ఏళ్లుగా కొడంగల్, రావల్‌పల్లి, ముదెల్లి మీదుగా రహదారిని ఉపగిస్తున్నారు. సేడెం నుంచి మల్ఖేడ్, చిత్తాపూర్, గుల్బర్గా, జేవర్గీ, ఆళంద్, బీజాపూర్, షోలాపూర్ తదితరప్రాంతాలను అనుసంధానం చేసే ప్రధాన రహదారులు ఉన్నాయి. అయితే కొంతమంది బషీరాబాద్, మైల్వార్ మీదుగా కర్ణాటకలోని ఆడిక్‌గ్రామం వద్దగల హైవే మీదుగా సేడెం వెళతారు. మార్గమధ్యంలో రోడ్డు సరిగ్గాలేదు. కొంతమంది బషీరాబాద్, ఇందర్‌చేడ్ మీదుగాకూడా వెళుతుంటారు. కొత్తరోడ్డు పూర్తయితే కేవలం గంటసేపట్లో సేడెం చేరుకునే వీలువుతుందని అంటున్నారు.

హైవే గుత్తేదార్‌తో ఎమ్మెల్యే కాన్ఫరెన్స్...

మహబూబ్‌నగర్ నుంచి చించోలి జాతీయ రహదారిపనులు పలుచోట్ల నత్తనడకన సాగుతున్నాయి. తాండూరు నుంచి కొడంగల్ వరకు ఫోర్ లైన్ల రోడ్డు, తాండూరు నుంచి చించోలి మార్గంలో కర్ణాటక సరిహద్దు వరకు రహదారి పనులు చురుకుగా సాగడం లేదు. తరచూ ప్రమాదాలు జరిగి ప్రజలప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నేషనల్‌హైవే పనులు వేగవంతంగా చేపట్టాలంటూ బుధవారం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీకి కాల్‌చేశారు. దాంతో సదరు ఉన్నతాధికారి నేషనల్‌హైవే పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌కు కాన్ఫరెన్స్ కాల్ చేసి, ఒకే కాల్‌లో ముగ్గురూ ఈరోడ్డుగురించి చర్చించారు. రింగ్‌రోడ్‌కంటే ముందు ఫోర్‌లైన్లరోడ్డు పూర్తిచేయించాలని గుత్తేదార్‌కు సూచించారు.మరోఐదారు నెలల్లో పనులుపూర్తిచేయాలని స్పష్టంచేశారు.

కొడంగల్, తాండూరుకు ఫిఫ్టీ ఫిఫ్టీ రూ.116.22 కోట్లతో రోడ్లు అగ్గనూర్ టూ కర్ణాటకకు లైన్ క్లియర్

రోడ్డు పనులకు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

విహెచ్‌సిలో వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

పూడూరు, మార్చి 13, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతితో కలిసి జిల్లాకలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందివివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఇన్‌పేషెంట్, ఔటోపేషెంట్ లాబరేటరీ, మందుల నిల్వగదితో పాటు ఏఎంసి తదితర రిజిస్టర్లను, భవనపరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భవన మరమ్మతు పనులను త్వరితగతిన చేపట్టాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా లైట్లు, ఫ్యాన్లను సమకూర్చుకోవాలన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఏవైనా మందులలోటు ఉంటే తనదృష్టికితెస్తే సరఫరాచేయిస్తానని వివరించారు. ఆరోగ్యకేంద్రంలో నిర్వహిస్తున్న వివిధపరీక్షలు,గర్భిణీలకు అందిస్తున్న వైద్యసేవలు, ప్రసవాలవివరాలపై ఆరాతీశారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు భరత్‌గౌడ్, డాక్టర్ దేవికారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయండి

ఇబ్రహీంపట్నం, మార్చి 13, ప్రభాతవార్త: రాష్ట్రబడ్జట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించి..తక్షణమే పెండింగ్‌లోని ఫీజురీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎబివిపి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దొంతగోని శివ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈమేరకు గురువారం రంగారెడ్డిజిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొంతగోని శివ మాట్లాడుతూ..విద్యారంగానికి అధికనిధులు కేటాయించి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని అనేకహామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లిప్రేమ చూపిస్తుందని విమర్శించారు. గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం 7శాతం నిధులు కేటాయించి వాటినికూడా పూర్తిగా విడుదలచేయకుండా విద్యారంగాన్ని ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. అదే విధంగా ప్రొఫెషనల్‌కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటాన మస్‌కళాశాలల్లో ఫీజులపెంపునకుప్రతిపాదించిన టిఏఎఫ్ఆర్సి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విద్యార్థుల నుండి విచ్చలవిడిగా ఫీజులు వసూలుచేస్తూ, ఉన్నతవిద్యను పేదవర్గాల విద్యార్థులకు దూరంచేయాలని చూస్తున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయంబర్స్మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని అదేవిధంగా విద్యారంగంలో ఉన్నఖాళీలను

జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎబివిపి నాయకులు

భర్తీచేసి టిఏఎఫ్ఆర్సి ఫీజులపెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. యూనివర్సిటీలకు బ్లాక్‌గ్రాంట్‌ను వాటిబడ్జెట్‌మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవించారు. విద్యారంగానికి అధికనిధులు కేటాయించకపోతే విద్యార్థి, నిరుద్యోగ సమాజం ఈప్రభుత్వాన్ని ఉపేక్షి ంచబోదని హెచ్చరించారు. కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్‌కమిటీ మెంబర్ ఆక్కిరి మహేష్, శంషాబాద్‌విభాగ్ కన్వీనర్, సూర్యప్రకాష్, ఎల్బీనగర్ విభాగ్ కన్వీనర్ శ్యామ్‌కిరణ్, స్టేట్ లాఫోరం కన్వీనర్ మల్లగిడి సాయి చరణ్, మహేశ్వర నగరకార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త: ఎల్ఆర్ఎస్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈనెల 31వతేదీలోపు ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లి స్తే ప్రభుత్వం 25శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని దరఖాస్తుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వస్థలాలు కబ్జాకాకుండా చూడాలని, ఆస్థలాలకు కంచెనిర్మించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గురువారం మేడ్చల్ జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌పరిధిలో వార్డు ఆఫీసర్ల, సంబంధిత అధికారులతో ఎల్ఆర్ఎస్‌ప్రక్రియపై సమీక్షాసమావేశం కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ గౌతమ్ ఎల్ఆర్ఎస్‌పై ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆరాతీసి, ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్ ఏవిధంగా చేస్తున్నారు. మొబైల్‌యాప్‌ద్వారా అప్లికేషన్‌నెంబరు,పేరు,మొబైల్ నెంబరు పలువివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్‌పెక్షన్‌చేసి రుసుం చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వనిబంధనలమేరకు క్రమబద్ధీకరణ కాపీలను వీలైనంత త్వరగా అందించటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో ప్రజల్లో నమ్మకంకలిగి మిగతావారు కూడా రుసుం చెల్లించటానికి ముందుకువచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రతి వార్డు ఆఫీసరు నిర్ణీతవ్యవధిలో నిర్దేశించిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈనెల 31వతేదీలోపు క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) రుసుం చెల్లించినట్లైతే ప్రభుత్వం 25శాతంరాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు క్రమబద్ధీకరణ పురోగతిని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు కారణాల తెలియజేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆస్తిపన్ను వసూలుచేసేప్రక్రియను వేగవంతంచేసి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని ఆయన కోరారు. ప్రభుత్వస్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ షబ్బీర్‌అలీ, బాచుపల్లి తహసీల్దార్ పూలసింగ్, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

మద్యం మత్తులో కన్నతల్లిని చంపిన యువకుడు

-ఆస్తిపత్రాలు ఇవ్వలేదని గ్యాస్ సిలిండర్‌తో దాడి

శంషాబాద్ మార్చి 14, ప్రభాతవార్త: తాగుడుకు బానిసగా మారిన ఓయువకుడు తాగినమైకంలో కన్నుమిన్నుకానక కన్నతల్లిపై విచక్షణారహితంగా దాడిచేసి ఆమె ప్రాణాలుతీశాడు. ఈ సంఘటన శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్‌స్టేషన్‌పరిధిలోని రాల్లగూడలో బుధవారంరాత్రి జరిగింది. ఆర్జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం రాల్లగూడ సమీపంలోని రాఘవేంద్రకాలనీలో నివాసం ఉంటున్న రాచమల్ల చంద్రకళకు ఇద్దరుకొడుకులు. కుటుంబసభ్యులతో ఆమెనివాసం ఉంటుంది. ఆమెపెద్దకుమారుడు ప్రకాష్ మద్యానికి బానిసగామారాడు. ఇష్టానుసారంగా మద్యంతాగుతూ డబ్బులకోసం తరచుగా తల్లిని వేధించేవాడు. ఆస్తిపత్రాలు ఇవ్వాలని గత కొన్నిరోజులుగా తల్లిని వేధిస్తున్నప్పటికీ ఆమెపత్రాలు ఇవ్వలేదు. దీనితో ఆగ్రహానికి గురైన ప్రకాష్ మద్యంమత్తులోనే కర్రతీసుకొని తల్లిపై దాడిచేశాడు. దెబ్బలకు తాళలేక ఆమె కిందపడిపోగానే గ్యాస్ సిలిండర్‌తో తలపై మోదాడు. దీనితో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. ఆర్జిఏ పోలీసులు కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

అజాగ్రత్త డ్రైవింగ్‌తో వ్యక్తి మృతి

మొయినాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: అజాగ్రత్త డ్రైవింగ్, అతివేగంతో వాహనాన్ని డ్రైవ్‌చేసి, ద్విచక్రవాహనం నడుపుతున్న చిల్కూర్‌గ్రామానికి చెందిన, కూలీవృత్తి చేసుకుంటున్న బక్కరాజు (35) అనేవ్యక్తికి అశోక్‌లేలాండ్ ఆటోని ఢీకొన్నాడు. వెంటనే మండలలోని జెబిఐఈటి ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం చిల్కూర్ గ్రామానికిచెందిన బక్క జక్కారయ్య(62) ఇచ్చినఫిర్యాదుమేరకు హిమాయత్‌నగర్ నుండి తన కొడుకు రాజు చిల్కూర్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా ఆటోడ్రైవర్ తనవాహనాన్ని అతివేగంగా అజాగ్రతగానడుపుతూవచ్చి, ఎదురుగా తనకొడుకు వాహనాన్ని ఢీకొట్టడంతో తన కుమారుడు అక్కడే మృతిచెందాడని ఫిర్యాదుచేశారు. ఈవిషయంలో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీకి యత్నం

-కాపలాగా పడుకున్న వ్యక్తిని హత్య చేసిన దుండగుడు

షాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: మద్యం దుకాణంలో చోరీకోసం వచ్చి వ్యక్తిని హత్యచేసిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో గురువారం తెల్లవారుఝామున చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాలమేరకు షాబాద్ మండలకేంద్రంలోని శ్రీదుర్గా వైన్‌షాప్ పక్కన ఉన్న కూల్‌పాయింట్లో షాబాద్‌గ్రామానికి చెందిన చేగూరి బిక్షపతి అలియాస్ ప్రవీణ్(35) పనిచేస్తున్నాడు. పనిముగిసిన తరువాత రోజు మాదిరిగానే వైన్‌షాప్ పర్మిట్‌రూంలో పడుకున్నాడన్నారు. గుర్తుతెలియని దుండగుడు మద్యందుకాణం వెనకాల గోడను పగులగొట్టి రంధ్రంచేశాడు. క్యాష్‌కౌంటర్లో ఉన్న రూ.40వేల నగదుతోపాటు, లిక్కర్ బాటిళ్లు, షాపులో ఉన్న సిసికెమెరా డివైస్‌ను ఎత్తుకెళ్లుతుండగా భిక్షపతి గమనించి అడ్డుపడడంతో దుండగునిచేతిలో ఉన్న ఇనుపరాడుతో తలపై గట్టిగాకొట్టడంతో బిక్షపతి తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని చేవెళ్ల ఏసిపి కిషన్, క్రైమ్ ఏసిపి శశాంక్‌రెడ్డి, సిసిఎస్, ఎస్‌వోటి ఇన్స్పెక్టర్ ప్రశాంత్, రమణారెడ్డిలు, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం బృందం సందర్శించి దుండగుని ఆనవాళ్ల కోసం వివరాలను సేకరించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీకొని ముగ్గురికి గాయాలు

షాబాద్, మార్చి 13, ప్రభాతవార్త: రెండుబైకులు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన మండలపరిధిలోని బోడంపహాడ్‌గ్రామ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలమైరకు బోడంపహాడ్‌గ్రామానికి చెందిన మొగిలిగెద్ద సుధాకర్, కొత్తపల్లి బాలయ్యలు పల్సర్‌బైక్ ఏపి28డిఎల్8830పై గ్రామానికి వెళ్తుండగా అదేగ్రామానికి చెందిన రజనికాంత్ స్ప్లెండర్‌బైక్ టిఎస్07జెవి225070పై గ్రామంనుండి పొలానికివెళ్తుండగా ఎదురెదురుగా అతివేగంగా ఢీకొట్టారన్నారు. ఈప్రమాదంలో తలతోపాటు చేతులకు,కాళ్లకు,ఛాతికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ప్రమాదంలో ముక్కు, చెవుల నుండి రక్తం కారడంతో పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. చికిత్సనిమిత్తం 108అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త: వెనకనుంచి అతివేగంగావస్తున్న ఆర్టీసీబస్సు ఢీకొన్నప్రమాదంలో మహిళ మృతిచెందినట్లు మోకిలా పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మోకిలక

మహిళలకు బహుమతులు ప్రధానం

మహిళలు బహుమతులు అందజేస్తున్న సాంబశివారెడ్డి

నిజాంపేట్, మార్చి 13, ప్రభాతవార్త

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలో మహిళలు సుకన్య, హిమాంబి, మంజుల, కృష్ణవేణి,హైమావతిల ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి, 31 వ డివిజన్ అధ్యక్షులు తోట బిక్షపతి కుమార్ రెడ్డి, కోమటి శ్రీనివాసులు, రమణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా మహిళ ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ మహిళలు మహాశక్తివంతులని అన్ని రంగాలలో రాణించగలిగే శక్తి సామర్థ్యాలు మహిళలుకు సంపూర్ణంగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రగతినగర్ స్మశానవాటిక సమస్యలను పరిష్కరించాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నేతలు

నిజాంపేట్, మార్చి 13, ప్రభాతవార్త

ప్రగతినగర్ స్మశానవాటిక అంత్యక్రియల సమస్యల గురించి బీఆర్ఎస్ నేతలు గురువారం ఎన్ఎంసి కమిషనర్‌ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 10 రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఎన్ఎంసి ఆఫీసులో సంబంధిత వ్యక్తుల ఫోన్ నంబర్స్ బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రగతినగర్ స్మశానవాటిక సమీపంలో నోటీసు బోర్డులు, అంత్యక్రియల ఛార్జీల గురించి సమాచార బోర్డు ఏర్పాటుతో పాటు నీటి పనులు, వాచ్‌మెన్, అంత్యక్రియలకు సంబంధించిన సంప్రదింపు ఫోన్ నంబర్ల సమాచారం, మరణ ధృవీకరణ పత్రాల కోసం రసీదు పుస్తకం ప్రగతినగర్ స్మశానవాటికకు సంబంధించి ఏవైనా ఇతర సమస్యలు ఉంటే వెంటనే అవసరమైన చర్యలు తిసుకోవాలని మేనేజర్ జయరాజుని అధేశించారు, కార్యక్రమంలో ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షులు ఉప్పు జస్వంత్, డివిజన్ యూత్ అధ్యక్షుడు సాయి కుమార్, ఎలీషా, మణికంఠ సాయి, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం

అత్తాపూర్ మార్చి13,ప్రభాతవార్త : నీరు పేద విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో గురువారం బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ సెంటర్ 2 లో డాక్టర్స్ క్రీనింగ్ మరియు న్యూట్రిషన్ బునియాద్ ప్రోగ్రామ్ కింద మేడ్ట్రానిక్‌యునైటెడ్ వే హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అంగన్వాడీ విద్యార్థులకు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముఖ్యంగా ప్రోటీన్ పౌడర్, విటమిన్లు, మినరల్స్, పారాసెటమోల్, ఆయిల్ మెంట్, ఓఆర్ఎస్ వంటి అవసరమైన పోషక పదార్థాలను అందజేశారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థుల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి అనేక ఆరోగ్య సంబంధిత సేవలను అందించామన్నారు నిర్వాహకులు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవ సేవే మాధవ సేవా చైర్మన్ ఏర్వ కుమారస్వామి, డైరెక్టర్లు గోంత్యాల శ్రీనివాస్, హేమలత, అంగన్వాడీ టీచర్లు అనిత, లక్ష్మి, మాధవి, రత్న కుమారి, హెల్పర్లు సంగీత, ఇంద్ర, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ మార్చి13,ప్రభాతవార్త : రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో పార్టీ సీనియర్ నాయకుడు సానం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సానం శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ముస్లిం సోదరులకు ఉపవాసం విడిపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని కులమతలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ముస్లింలు,పాల్గొన్నారు

సైలెన్సర్ లేని వాహనాలను సీజ్ చేయండి

పేట్ బషీరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త

సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేయాలని గురువారం సూరారం ట్రాఫిక్ పోలీసు సిఐ శ్రీనివాస్‌కి పర్యావరణ ప్రేమికుడు సమాజక కార్యాకర్త కోలా రవీందర్ ముదిరాజ్, రవీ చారిలు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరారం కాలనీ మెయిన్ రోడ్లపై సైలెన్సర్ లేకుండా యువకులు ఓవర్ స్పీడ్‌తో ప్రజలను భయ బ్రాంతులను చేస్తున్నానరని అన్నారు. చిన్నపిల్లలు భయపడి నిద్రలు లేకుండా ఆసుపత్రి పాలవుతున్నారని పేర్కొన్నారు. అలాంటివారిపై త్వరగా చర్యలు తీసుకుని అరెస్టు చేసి, వాహనాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. సిఐ శ్రీనివాస్ స్పందిస్తూ త్వరలోనే దీనిపై స్పెషల్ రీలు పెట్టించి అరెస్టే చేసి, కోర్టుకు పంపిస్తామని తెలియజేయడం జరిగింది. తదుపరి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామ ని ఎవరైనా ఇటువంటి వాహనాలను కనబడితే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని వెంటనే వారిని, కోర్టుకు పంపిస్తమని అన్నారు.

అవార్డులు మరింతగా బాధ్యతను పెంచుతాయి

-ప్రముఖ సినీనటుడు పసునూరి శ్రీనివాసులు

పురస్కారాలను ప్రదానం చేస్తున్న సినీనటుడు పసునూరి శ్రీనివాసులు, హాస్యబ్రహ్మ శంకరనారాయణ

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: అవార్డులు మరింతగా బాధ్యతను పెంచుతాయని ప్రముఖ సినీనటుడు పసునూరి శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆర్టిసిక్రాస్‌రోడ్స్ కళాభారతి, సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రగతి మహిళా సామాజిక, సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు సుధారాణి కృష్ణంరాజు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పసునూరి శ్రీనివాసులు మాట్లాడుతూ జీవితంలో భార్య భర్త ల మధ్య పట్టు విడుపు వున్నపుడే జీవితం అనేది ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు ఎన్నో ఉన్నత పదవులలో రానిస్తున్న వారి పట్ల ఇంకా అణిచి వేత కొనసాగడం పట్ల ఆందోళన వ్యక్తం చేసారు. సమాజం లో సేవ చేసే బాధ్యత ను మరింతగా పెంచుతాయన్నారు. అధ్యక్షత వహించిన ప్రముఖ పాత్రికేయులు హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ మాట్లాడుతూ మహిళా గురించి తాను రాసిన మహిళా శతకం గురించి వివరించారు. ఈ సందర్భంగా నైటింగేల్ ఇండియా సరోజినీ దేవి ఎక్స్లెంట్ అవార్డు ను ప్రముఖ సామాజిక సేవకురాలు సీనియర్ సూపరింటెండెంట్ కోర్ట్ పివిపి ఆంజనీ కుమారికి, ధన్వాంతరి ఎక్సిలెన్సీ అవార్డు డా. సుజాతకు అందించారు. వైద్య రత్న,నారి రత్న, నారి శిరోమణి, ఝాన్సీ లక్ష్మి బాయ్ అవార్డ్స్ గాయని గాయకులుకూ అవార్డులను మరో 35 మందికి సేవ అవార్డ్స్ అందచేశారు. ఈ కార్యక్రమం లో భువన రాధ, జూనియర్ బాలు అధ్యర్యంలో నిర్వహించిన సంగీతలహరి ప్రేక్షకులను రంజిప చేసింది. ముఖ్య అతిధి శ్రీనివాసులు, మోనశ్రీ, రాయరావ్ గారు కూడా పాటలు పడి ఉల్లాస పరిచారు.ఈ కార్యక్రమం లో మోనశ్రీ మల్లిక్, రాయరావ్ విశేశ్వరారావ్, డా. సుజాత, ఆంజనీ కుమారి, జ్యోతి సర్పంచ్, పోలీస్ ఆఫీసర్ ప్రేమరెడ్డి, డా. అనురాధ,శ్రీలత,భువన రాధ, శివ రాం, సంస్థ అధ్యక్షులు శ్రీమతి సుధారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ప్రముఖ కవి, రచయిత కొండ రవీందర్ నిర్వహణ లో జరిగింది.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి : శివసేనా రెడ్డి

పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను అభినందిస్తున్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి

తార్నాక, మార్చి 13 ప్రభాతవార్త : మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ ప్రీమియర్ లీగ్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఐదు రోజుల పాటు జరగనున్న పోటీలకు, మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి క్రీడలు నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని అభినందించారు. క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్థ సేవలను గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకోవచ్చని వారు ఉద్ఘాటించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగాన్ని అభివృద్ధి పర్చడానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కె. ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్,హేమంత్, బాలు, విజయ్, సీపీఐ హైదరాబాద్ జిల్లా నేత చెట్టుకింద శ్రీనివాస్ తో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

నీరా కేఫ్ భవనం గీత కార్పొరేషన్‌కు అప్పగించడం హర్షణీయం

-మంత్రి పొన్నంకు కృతజ్ఞతలు తెలిపిన గౌడ సంఘాల నేతలు

పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, బండి సాయన్నగౌడ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: గౌడకులస్తుల ఆత్మ గౌరవ ప్రతీక నీరా కేఫ్ ను గౌడకులానికే దక్కేలా చేస్తా అని ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే టూరిజం శాఖ నుంచి గీత కార్పొరేషన్ సంస్థ కు బదిలీ చేస్తూ తీసుకున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తీసున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎలికట్టె విజయ్‌కుమార్ అన్నారు. ఈమేరకు గురువారం వివిధ గౌడసంఘాల ప్రతినిధుల బృందంతో కలిసి మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొక్కె అందజేసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల టూరిజం శాఖ నీరా కేఫ్ ను ఎత్తివేస్తూ టూరిజం హోటల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్ని గౌడ సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇది ప్రవేటు వ్యక్తులకు చెందకూడదని,గౌడ సమస్యలు ఏది ఉన్న నేను పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిసి ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకొనిపోయి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారున్నారు. ఇచ్చిన మాట ప్రకారమే నీరాకేఫ్‌ను గీతకార్పొరేషన్‌కు అప్పగించారన్నారు.అలాగే జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు, సేఫ్టీ కిట్, బిసి రిజర్వేషన్లు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, చీకటి ప్రభాకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు చెక్కిళ్ళ మధు సూదన్ గౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , మీరయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

చేనేత అభివృద్ధికి బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలి

-పూర్వ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

ప్రసంగిస్తున్న పూర్వ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

చిక్కడపల్లి,మార్చి 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో చేనేత అభివృద్ధికి బడ్జెట్లో రూ.2వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. గురువవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వనం శాంతికుమార్, కూరపాటి రమేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో చెరుపల్లి సీతారాములు మాట్లాడారు. రాష్ట్రంలో చేనేత మరియు పవర్లూమ్ కార్మికులకు ఉపాధి లేక సంక్షేమ పథకాలు అమలు కాక గత సంవత్సర కాలంగా 32 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం నేతన్నల సమస్య ఎంత తీవ్రంగా ఉందో రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి వాగ్దానాలలో భాగంగా రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ ఉపాధి కల్పిస్తామని ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను ఉత్పత్తి చేయించడం ద్వారా కార్మికులకు ఉపాధి కల్పించి మెరుగైన ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అనేక వాగ్దానాలు ఇచ్చిందన్నారు. మహిళా స్వయం సహాయక గ్రూపులకు రెండు చీరలు చొప్పున ఉత్పత్తి చేయిస్తామని గత ఎనిమిది నెలల క్రితం ప్రకటించి నేటికీ ఈ పథకాన్ని ప్రారంభించకపోవడం ఇటు కార్మికులను అటు మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు జరిపి పాలకవర్గాలను నియమించి సహకార రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గత ప్రభుత్వానికి సమస్యలను పరిష్కరించాలని అనేక సందర్భాలు విన్నవించిన సమస్యలను పరిష్కరించకుండా ప్రకటన వరకే పరిమితం అయ్యారని, రాష్ట్ర ప్రభుత్వానికి చేనేతల పట్ల చిత్తశుద్ధి ఉంటే 19వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2వేల కోట్లు కేటాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో చేనేతకు న్యాయం జరగకపోతే చేనేత సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

లక్ష్మీగణపతి దేవాలయంలో హుండీ లెక్కింపు

చిక్కడపల్లి, మార్చి 13 ప్రభాతవార్త: ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రీ లక్ష్మి గణపతి దేవాలయంలో బుధవారం హుండి లెక్కింపు చేపట్టారు. నాలుగున్నర నెలల ఆదాయం 3 లక్షల 11 వేల 574 రూపాయల వచ్చినట్లు రినవేషన్ కమిటీ చైర్మన్ నర్సింగ్రావు, ఆలయ ఈవో పీ. లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్రావు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాల కల్పనకు నిరంతరం పాటుపడుతామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, కమిటీ సభ్యులు ప్రతిఒక్కరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అండాళు, ఆలయ కమిటీ సభ్యులు గుర్రం దినేష్, బాను చందర్, నవీన్ అర్చకులు కాశీనాథ శర్మ, భవనంద శర్మ, వేణుగోపాల చారి, జగన్మోహనచార్యులు, రామాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్లను కలిసిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ

అత్తాపూర్ మార్చి13,ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ లో జరుపుకునే జయంతి కారిక్రమాలకు తగిన ఏర్పాట్లు చేసే విధంగా అధికారులతో సమన్వయం చేసి నూతనంగా ఏర్పడ్డ కమిటీకి సహకరించాలని రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పొడుగు అర్చన జయప్రకాశ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీ శంకర్ లను నూతనంగా ఏర్పడ్డ రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో కలిసి వారిని సన్మానించి నూతన కమిటీని పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షులు శ్రీ పోయిల జీవన్ దాస్ ,ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగలారం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్, పంభాల రాజు,శ్రీ పచ్చ నర్సింగ్ రావు,పోయిల మోహన్ రావు,పత్యారా నర్సింహా,గొడుగు సంజీవ,నాగని సురేష్,సి.చెన్నయ్య,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్,కవ్వగూడెం గౌతమ్,లేవి రాజ్ తదితరులు ఆయనను కలిసినవారిలో ఉన్నారు.

భారత సెయిలింగ్ జట్టులో రిజ్వాన్, లాహిరి, వినోద్

-సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ టోర్నీకి ఎంపిక

భారత జట్టుకు ఎంపికైన రిజ్వాన్, లాహిరి,వినోద్ తదితరులు

హైదరాబాద్, మార్చి 13,ప్రభాతవార్త: సింగపూర్ యూత్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే భారత జట్టుకు హైదరాబాద్‌కు చెందిన రిజ్వాన్ మొహమ్మద్ (పాట్టిగడ), లాహిరి కొమరవెల్లి (రసూల్‌పురా), వినోద్ దండు (నల్లగుట్ట) ఎంపికయ్యారు. ఈనెల 14 నుంచి సింగపూర్ లోని నేషనల్ సెయిలింగ్ సెంటర్ లో జరిగే ఈ టోర్నీలో 25 దేశాల నుంచి 200 మంది పాల్గొంటుండగా రిజ్వాన్, లాహిరి గోల్డ్ ఫ్లీట్ కోసం ఎంపికయ్యారు. ఈఇద్దరూ అండర్15 ఆప్టిమిస్ట్ క్లాస్ బోట్స్ విభాగంలో పోటీ పడతారు. ఈ టోర్నీలో భారత టీమ్ మేనేజర్‌గా హైదరాబాద్‌కే చెందిన ధరణి లావేటి వ్యవహరించనుంది. ఆమె గతంలో జూనియర్ 420 క్లాస్‌లో నేషనల్ చాంపియన్. హైదరాబాద్ కోచ్ సుహీమ్ షేక్ జాతీయ కోచ్‌గా ఈటోర్నీలో భారత జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ప్రస్తుతం ఈ బృందం కొంపల్లిలోని సుచిత్ర అకాడమీలో అత్యుత్తమ ఫిట్‌నెస్ కోచ్‌ల నేతృత్వంలో శిక్షణ పొంతుదోంది. కాగా, సింగపూర్ చాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి మొత్తం ఎనిమిది సెయిలర్లు పోటీ పడనున్నారు. హైదరాబాద్ సెయిలర్లకు తోడు చెన్నైకి చెందిన నేషనల్ చాంపియన్ శ్రేయా కృష్ణ, భోపాల్‌కు చెందిన సమృద్ధి బాఠమ్ కూడా ఈ జట్టులో ఉన్నారు. తమకు ఇది మూడో అంతర్జాతీయ టోర్నమెంట్‌అని, యాట్ క్లబ్‌లో నాణ్యమైన డైట్, యోగా సాధనతో ఫిటినెస్ పెంచుకొని బలంగా తయారయ్యామని రిజ్వాన్, లహిరి తెలిపారు. ఈ టోర్నీలో దేశానికి మంచి పేరు తీసుకురావడమే తమ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ టోర్నీకి సెయిలర్లు ఎంపికవ్వడం పట్ల తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడు, హైదరాబాద్ యాట్ క్లబ్ డైరెక్టర్ సుహీమ్ షేక్ సంతోషం వ్యక్తం చేశాడు.

శిక్షకులు సమాజంలో మార్పుకు ఎంతో కీలకం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: ట్రైనర్లు సమాజంలో మార్పుకు అత్యంత కీలకమైన వ్యక్తులని, నాణ్యత గల శిక్షకుల అవసరం ప్రతి రంగంలో ఎంతో ముఖ్యమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రామ్‌చందర్ చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు హైదర్‌గూడలో నిర్వహించిన 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్' కార్యక్రమం విజయవంతంగా కొనసాగి గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శిక్షణలో భాగంగా ప్రతి శిక్షకులకు వారి శిక్షణా కార్యక్రమాల ద్వారా సగటు వ్యక్తుల యొక్క వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తద్వారా భవిష్యత్తు తరాలకు సమర్థవంతమైన శిక్షకులను తయారుచేయడమే ప్రధాన లక్ష్యంతో ఉండాలని ఆయన సూచించారు.ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ, పరిశోధనా సంస్థ, కల్‌కత్తా సహకారంతో నిర్వహించారు.కార్యక్రమంలో కల్‌కత్తా నుంచి వచ్చిన నిపుణులు డాక్టర్ గౌతంనంది, డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి, రవిచంద్ర, శ్రీపూజ ప్రాముఖ్యమైన ఉపన్యాసాలు చేశారు.

ప్రతిసారి ప్రజలను మోసం చేస్తున్న నరేంద్రమోడీ

-సిపిఐ నేత వి.ఎస్.బోస్ ఆరోపణ

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: ప్రతి సారి ప్రధాని నరేంద్రమోదీ మోసపూరిత మాటలు చెపుతూ ప్రజలను దగా చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్. బోస్ ఆరోపించారు. అవినీతిని తన పాలనలో సహించనని, దేశంలోని అవినీతి పరులను నిద్రపోనీకుండా చేస్తానని ఆనేక సార్లు మోదీ ప్రకటనలు చేశారని, కాని దేశంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతున్నదని ఆయన గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ప్రకటలో విమర్శించారు. విదేశాలకు పారిపోయిన అవినీతి పరులు, మోసకారులను సంవత్సరాలు తరబడినా వారిని స్వదేశానికి మోదీ తీసుకురాలేకపోయారని చెప్పారు. వారిపై ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. విదేశాలకు పారిపోయిన లలిత్ మోదీ తప్పుడు రికార్డులతో పౌరసత్వం పొందినా ప్రధానిగా ఉన్న మోదీకి ఏలాంటి పట్టింపులేదని, లలిత్ మోదీ చేసిన నేరాలను, ఘోరాలను గమనించిన ఆ దేశం ఆయన పౌరసత్వాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. కనీసం ఇప్పటికైనా మోదీ పనికిరాని మాటలు ఆపి ప్రజలను మోసం చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

సైఫాబాద్, మార్చి 13 ప్రభాతవార్త: పారిశుధ్ధ కార్మికులు సమాజానికి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జిహెచ్ఎంసి సర్కిల్ 16 డిప్యూటి కమిషనర్ మారుతిదివాకర్‌బాబు కొనియాడారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పారిశుద్ధ కార్మికులు ఉదయం నుంచి తమ విధులను నిర్వహిస్తూ నగరాభివృద్ధికి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా భివృద్ధి శాఖ సౌజన్యంతో ఉజ్వల సాంస్కృతిక సామాజికి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, బాగ్ అంబర్‌పేట కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, టిఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థముదిరాజ్, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

నిజాంపేట్, మార్చి 13, ప్రభాతవార్త

33/11కేవీ ప్రశాంతిహిల్స్ సబ్ స్టేషన్‌లో మధ్యాహ్నం 1

అంగన్‌వాడిలో ముందస్తు హోలీ

నవాబుపేట,మార్చి13,ప్రభాతవార్త : నేడు హోళి పర్వదినం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని చిట్టిగిద్ద అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు ముందస్తు హోళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కేరింతల మధ్య హోళి వేడుక నయనందకరంగా జరిగింది. బుడిబుడి అడుగువేస్తూ ముసిముసి నవ్వుల మధ్య ఒకరికి ఒకరు రంగులు పూసుకుని వేడుకను ఉత్సహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త హంసమ్మ, ఆయా సత్యమ్మ పాల్గొన్నారు. పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి క్యాన్ల బహూకరణ

త్రాగునీటిక్యాన్లను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

జిల్లెడుచౌదరిగూడ,మార్చి13,ప్రభాతవార్త: వేసవికాలం అధికమవుతున్న సందర్భంలో విద్యార్థులకు త్రాగేందుకుగాను త్రాగునీటి క్యాన్లను బహుకంరించడంఎంతోఅభినందనీయమని పాఠశాల ప్రదానోపాధ్యాయురాలుసునీతఅన్నారు. గురువారం 2009:10 సంవత్సరానికి చెందిన విద్యార్థులు పాఠశాలకు 8త్రాగునీటి క్యాన్లను బహుకరించారు. తమ పాఠశాలలో విద్యాను అభ్యసించి త్రాగునీటితోఇబ్బంది పడుతున్న విద్యార్థులకు నీటిక్యాన్లను అందజేయడంతమకేంతో అనందంగ ఉందని అన్నారు. ఉపాధ్యా యులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 13,పభాతవార్త: గ్రామీణ ప్రాంతాలతో పాటు గిరిజన ప్రాంత తాండాలలో త్రాగునీటి ఇబ్బందులు తెత్తకుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గుంజల్‌పహాడ్ ధర్మ్యతాండ, వాచ్యతాండ, పెద్ద ఎల్కిచర్ల, తదితర గ్రామాలలో ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ మిషన్ భగీరథ, అధికారులు, గ్రామీణ ప్రాంతాలలోని మారుమూల తాండాలకు సకాలంలో నీటిని సరపఫర చేయాలని అన్నారు. త్రాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో సంబధిత పంచాయితీ కార్యదర్శులు సింగిల్ పేజ్ మోటర్లను కొనుగోలు చేసి నీరు సరఫర చేయాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగ పనులు చేపట్టాలని ఎంపిడిఓ అవగాహన కల్పించారు. గ్రామాలలో గల నర్సరీలను తనిఖి చేసి మొక్కలకు సకాలంలో నీరందించి మొక్కలను సంరక్షించాలని కోరారు. మిషన్ భగీరథ ఇంజనిర్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిఐటియూ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతి

కమిషనర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్‌రూరల్, మార్చి 13, ప్రభాత వార్త: మున్సిపల్‌లో విలీనమైన పారిశుద్ధ్య కార్మికులకు తక్షణమే మున్సిపల్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పోచారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం కమిషనర్ వీరారెడ్డిని కలిసి గ్రామ పంచాయతీలు మున్సిపల్‌లో వీలీనమైనప్పటి నుండి కార్మికులకు మున్సిపల్ జీతాలు ఇవ్వాలని కోరారు. ఇప్పటి వరకు పంచాయతీల ప్రకారమే జీతాలు ఇస్తున్నారని అన్నారు. పంచాయతీలు మున్సిపల్‌లో వీలీనమై ఆరు నెలలు కావాస్తున్నా కార్మికులకు అధికారికంగ పంచాయతీలు ఇస్తున్నారని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కార్మికులకు మున్సిపల్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ చింతల యాదయ్య,సబిత,బిక్షపతి,జంగయ్య, కనకరాజు పాల్గొన్నారు.

ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

రాజమాత పౌండేషన్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన దృశ్యం

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 13, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ ప్రతాప సింగారం జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు రాజమాత ట్రస్టు వారు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరీని గురువారం అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌తోపాటు కాంపాక్స్, స్టేషనరీ మేటీరీయల్స్‌ను దాదాపు 60 మందివిద్యార్థులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాజమాత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌రెడ్డి,ఉపాధ్యక్షుడు మనోజ్‌రెడ్డి, సభ్యులు సింహ, సంతోశ్, సంజు, విజయ్ తదితరులున్నారు.

మూడుసార్లు ఎమ్మెల్యేఅయినా చేసిందేమీ లేదు..

మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

తలకొండపల్లి,మార్చి13,ప్రభాతవార్త:కల్వకుర్తి మాజీఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవాలని చూడడం విడ్డూరమని తలకొండపల్లి మాజీమండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రేణురెడ్డి, డేవిడ్‌లు విమర్శించారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలనికోరుతూ గతంలోగ్రామస్తులు అందరితో ఉద్యమాన్ని చేసి జయపాల్ యాదవులు విన్నవించుకున్నప్పటికీ మండల అంశాన్ని సున్నితంగా తిరస్కరించారని, ప్రస్తుతం గ్రామానికి చెందిన కొంతమంది మండలం ఏర్పాటు పేరుతో అసెంబ్లీముట్టడికార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటనలు ఇవ్వడంతో పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టును ఖండిస్తూ జయపాల్ యాదవ్‌మద్దతు పలుకుతూ మండలం ఏర్పాటు చేయాలని కోరడం ఎంత వరకు సమంజసం అని గతంలో పలుమార్ల జేఏసీగా ఏర్పడి గ్రామస్తులు అందరం మండలం ఏర్పాటు చేయాలని కోరగా ఎంపీటీసీలు లేనందున మీది మండలం కాదని తెగేసి చెప్పాడని ప్రస్తుతం మళ్లీ మండలం ప్రస్తావన తెచ్చి రాజకీయ లబ్ధి కొరకు వాడుకుంటున్నట్లు వారు విమర్శించారు. గ్రామంలోని కొంతమంది గ్రామ ప్రజలకు తెలియకుండానే అసెంబ్లీ ముట్టడిఅని వాట్సాప్ లలో మెసేజ్లు పంపుతూ అలజడిసృష్టించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

గట్టిపల్లపల్లి గ్రామాన్ని మండలం ఏర్పాటు కొరకు మేము ఎప్పుడువ్యతిరేకం కాదని, ప్రజలలో మాపై వ్యతిరేకత తేవాలని చూస్తున్నారని అసెంబ్లీ ముట్టడిడ్రామాకు తెరతీసినట్లు వారు విమర్శించారు. కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు అబద్ధ పు ప్రచారం చేసి వారి స్వలాభం కోసం మండల అంశాన్ని తెరపైకి తెచ్చి వాడుకుంటున్నట్లు వారు విమర్శి ంచారు. విలేకరుల సమావేశంలో మాజీ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాదె రేణురెడ్డి, డేవిడ్, సొప్పరి శీను, మట్ట అంజయ్య, జక్కుల మల్లేష్‌లు ఉన్నారు.

మొల్ల రచనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

బిసిసేన ఆధ్వర్యంలో కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు

మొల్ల విగ్రహానికి నివాళులర్పిస్తున్న బిసీ సేన నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 13 : షాద్‌నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో తెలుగు భక్తి సాహిత్యంలో వెలుగు నింపిన మొల్ల జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ మొల్ల తెలుగు సాహిత్యంలో సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, సామాన్య కుటుంబం నుంచి వచ్చి గొప్ప భక్తి కవయిత్రిగా ఎదిగారని అన్నారు. ఇలాంటి మహనీయుల జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. పాఠ్య పుస్తకాలలో ఆమె రచనలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీసేన జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, తాలుకా అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప, ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు తంగెడిపల్లి శంకర్, ఉపాధ్యక్షుడు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, గ్రంథాలయ కోశాధికారి రవి గౌడ్, శ్రీనివాసులు, చందు తదితరులు పాల్గొన్నారు.

కెపిఆర్‌ఐటిలో ఉత్సాహంగా జాతీయస్థాయి క్రీడలు

ఘట్‌కేసర్,మార్చి 13,ప్రభాతవార్త:క్రీడల్లోరాణిస్తేఉజ్వలభవిష్యత్ ఉంటుందని జెఎన్‌టియు స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ-పిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్‌ఎస్ఎస్.దిలీప్‌అన్నారు.ఘట్‌కేసర్ మున్సిపల్‌ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో జాతీయస్థాయి క్రీడాఉత్సవం కురు క్షేత్ర-2025 నిర్వహించారు. దిలీప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో క్రీడానైపుణ్యత,మైత్రి భావాన్ని పెంపొందించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 120 జట్టు కురుక్షేత్ర పోటీల్లో పాల్గొన్నాయి. రెండు రోజుల పాటు కబడ్డీ,బాస్కెట్‌బాల్ తదితర క్రీడాపోటీలు ఉత్సాహంగా జరిగాయి. గెలు పొందిన క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు,బహుమతులను అందజేశారు. కురు క్షేత్ర జాతీయ పోటీలను నిర్వహించడంపై చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, వైఎస్‌చైర్మన్ కొమ్మూరిప్రశాంత్‌రెడ్డిలునిర్వాహకులను అభినందించారు.కేపీఆర్‌ఈఎస్ డైరక్టర్ డి. సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్‌డాక్టర్‌రవీంద్ర ఏక్లార్కర్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, పిజికల్ డైరక్టర్లు ఏ.రంజిత్, టి.లివిజా రాణి, సంజీవులు, క్రీడల సమన్వయకర్తలు పాల్గొన్నారు.

ఇప్పలపల్లి గ్రామస్థులను అరెస్టు చేసిన పోలీసులు

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి మార్చ్ 13, ప్రభాతవార్త:తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొంతమంది గ్రామ ప్రజలను, బి ఆర్ఎస్ కార్యకర్తలను బుధవారం అర్ధరాత్రి అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషనులకు తరలించారు. గట్టుప్పలపల్లి గ్రామానికి చెందిన వారు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలంటూ గత కొంతకాలంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది. బుధవారం నాడు అసెంబ్లీ ముట్టడిస్తామంటూ మెసేజ్లు ఇవ్వడంతో బుధవారం అర్ధరాత్రి ఆమనగల్ సిఐ ప్రమోద్ కుమార్, తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంతుల ఆధ్వర్యంలో పోలీసులు గట్టు ఇప్పల పల్లి గ్రామానికి వెళ్లి వారి ఇంట్లో నుంచి బి ఆర్ఎస్ కార్యకర్తలను, గ్రామస్తులను ముందస్తుగా అరెస్టు చేశారు. తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో 18 మంది, కర్తాల్ పోలీస్ స్టేషన్కు 5 మంది ఆమనగల్ పోలీస్ స్టేషన్ 15 మందిని తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అరెస్టు చేసిన వారి వద్దకు తలకొండపల్లి, కర్తాల్, అమంగల్ పోలీస్ స్టేషనులకు వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జయపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వాలు గుర్తించాలని, నూతన మండలాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో గట్టు ఇప్పలపల్లి గ్రామం మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య, టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఢిల్లీ కృష్ణయ్య, మండల కృష్ణయ్య, రాజేందర్, రాజశేఖర్ మహేష్ తదితరులున్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 13 : షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ సెంటర్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2025 ధీమ్ మీ కిడ్నీలు బాగున్నాయా..? ముందుగానే గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడండి అనే ముఖ్య ఉద్దేశంతో దీర్ఘకాలిక మూతపిండాల ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి, మూత్రపిండాల వ్యాధిని ముందుగానే గుర్తించడంపై వివరించారు. మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన ఆహారపు అలవాట్లతో భోజనం చేయాలని, మంచినీళ్లు ఎక్కువగా తాగాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్, మద్యపానం, ధూమపానం అలవాట్లు ఉన్నవారు, మధుమేహం, రక్తపోటు ఉన్నవారు మూత్రపిండాల వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. షాద్‌నగర్ ప్రభుత్వ డయాలసిస్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న జగదీశ్వర్ రెడ్డి, అమీరుద్దిన్, జాఫర్‌లు మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న వారిని సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటూ చికిత్స అందిస్తున్నారని తెలిపారు. షాద్‌నగర్‌లో రోజుకు 18 మందికి, నెలలో 400 మందికి డయాలసిస్ చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ కార్తీక్, సిక్పతుల్లా, మధుసూదన్, రాజశేఖర, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

బొంరాస్‌పేట్, మార్చి13, ప్రభాతవార్త: పాఠశాల అభ్యున్నతి కై అహర్నిశలు కృషిచేసిబదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు భూదేవీ ఉపాధ్యాయురాలు సత్యవతి చేసిన సేవలు చిరస్మరణీయ మని ఎంఈఓ హరిలాల్ అన్నాడు .మండల పరిదిలోనినాగిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాల లోగతంలో పదేళ్ళపాటు ప్రదానోపాధ్యాయురాలిగా భూదేవి,ఉపాధ్యాయు రాలిగా సత్యవతి లు విధులు నిర్వహించారు.జూన్ 2024 న జరిగిన బదిలీలందు పాఠశాల ండి బదిలీ పై వెళ్ళారు.

కాగా వీరికి గురువారం ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల విద్యాధికారి హరిలాల్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖఖీగిజ ,గిఖజళీ,జగిఈ ఉపాధ్యాయ సంఘాల నేతలు మరియూ గ్రామ పెద్దలు వీడ్కోలు అందుకున్న ఉపాధ్యాయుల ం ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈఓ, ఉపాధ్యాయ సంఘ నేతలు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు గత పదేళ్లుగా

పాఠశాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ వీడ్కోలు సమావేశంలో ఉపాధ్యాయ సంఘ నేతలు బాకారం మల్లయ్య, చంద్ర శేఖర్ ,అనిల్ కుమార్, శ్రీప్రియ,మేరాజ్, మల్లేష్, పరమేశ్వరిసాయిలు పాల్గొన్నారు.

పిఎం శ్రీ పథకం, మొబైల్ అంగన్వాడి కేంద్రాలు వెంటనే రద్దు చేయాలి

17,18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండు రోజుల వంటావార్పు
సిఐటియూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి

ఇబ్రహీంపట్నం, మార్చి 13, ప్రభాతవార్త : ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీపథకాన్ని, మొబైల్ అంగన్వాడి సెంటర్లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17,18 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 48గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమంలో తాము కూడా పాల్గొంటామని గురువారం ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు కార్యాలయంలోఎ హెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడిటీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి,సిఐటియూజిల్లానాయకులు పోచమోని కృష్ణ మాట్లాడుతూ..అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కేంద్రంలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడి పథకానికి కావలసినన్ని అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మొబైల్ అంగన్వాడిసెంటర్ ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోనే కొనసాగించా లన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మర్చిపోయింది విమర్శించారు. అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్, మినీ సెంటర్ల లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరుతూ ఈనెల 17, 18 తేదీల్లో సెంటర్లు బందు పెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రెండురోజులధర్నా, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిచనున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు బేబీ, బాలమని, లక్ష్మి పాల్గొన్నారు.

పండరీపూర్‌కు కాలినడకన చేరుకున్న భక్తులు

పండరీపూర్ చేరుకున్న మండలానికి చెందిన భక్తులు

నవాబుపేట మార్చి 13,ప్రభాతవార్త : మండల పరిధిలోని దాతపూర్, మాదిరెడ్డిపల్లి, ఆర్కతల, ఎత్రాజ్‌పల్లి, వట్టిమీనపల్లి తదితర గ్రామాల నుండి మహారాష్ట్రలోని పండరిపూర్ వరకు భక్తులు కాలినడకన బయలుదేరి గురువారం రోజు చేరుకున్నారు. ప్రతిఏటా ఈ గ్రామాల నుండి పండరిపూర్ కాలినడకన వెళ్ళడం రివాజు. ఈ నేపథ్యంలో ఈ సారికూడ వయోభేదం లేకుండా భక్తులు మండుటెండలో కాలినడకన దాదాపు 200 మంది 350 కిలోమీటర్ల దూరం కాలినడకన చేరుకున్నారు. వ్యప్రయాసాలకోర్చి భక్తిశ్రద్ధలతో వారి ప్రయాణం సాగింది. వాహనంలో వారుకి కావాల్సిన వంట సామాగ్రిని సమకూర్చుకుని నిత్యం ఓపిక ఉన్నంత దూరం కాలినడకన ప్రయాణం సాగించి గమ్యం చేరుకున్నారు. గురువారం ఈ యాత్రలో మాజీ సర్పంచ్, ఏఎంసీ వైస్ చర్మన్ బన్వంత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బోజిరెడ్డి తదితరులు చేరుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి నడక యాత్రలో గడిపారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న షాద్‌నగర్ జాగృతి నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి13 : తెలంగాణ ఆచార సాంప్రదాయాలను బతుకమ్మ పండగ విశిష్టతను జాగృతి ద్వారా ప్రపంచానికి చాటి చెప్పి మరుగున పడ్డ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాణం పోసి, తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి, తెలంగాణ పండగలకు జీవం పోసి, తెలంగాణ రాష్ట్ర ఔనత్యాన్ని పెంచి, తెలంగాణ రాష్ట్ర కళలను గుర్తించి వాటిని పునరుద్ధరించడంలో ముఖ్యభూమిక పోషించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగాఆమెనుమర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలంగాణ జాగృతి షాద్‌నగర్ నియోజకవర్గ మాజీ కన్వీనర్ ఎం.డి.ముస్తఫా తెలిపారు. కల్వకుంట్ల కవితకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాగృతి నాయకులు బాలాజీ, ఉదయ్, రమేష్, రాజు, శ్రీను తదితరులు ఉన్నారు. వైఎం తండాలో ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలుతెలంగాణ రాష్ట్రఎస్సీ,ఎస్టీకమిషన్ మాజీ సభ్యుడు ముడావత్ రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వైఎం తండాలోఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాత్లావత్ అరుణరమేష్ నాయక్,బాబురామ్ నాయక్,పాత్లావత్ అన్యా నాయక్, రాములు నాయక్, సూర్య నాయక్, రామ్‌జీ నాయక్, లోక్య నాయక్ పాల్గొన్నారు

దాతలను సన్మానించిన గ్రామస్థులు

దాతలను సన్మానిస్తున్న గ్రామస్థులు, నాయకులు

పెద్దేముల్, మార్చి 13, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో 12 శతాబ్దం కాలం నాటి చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణానికి దాతలు మాజీడిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి రూ.1 లక్షా 50 వేలు, మారెపల్లి వెంకట్‌రెడ్డి రూ.1 లక్షా 50 వేలు (శిఖర నిర్మాణం), వంకదార రాజేష్, లగిశెట్టి పవన్ (చెన్నకేశవ మెడికల్ హాల్ తాండూరు) ధ్వజస్థంభం విరాళం ఇవ్వడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం అందజేసిన దాతలనుగ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తలారి వీరప్ప, అవుసలి రవి, నాయకులు, గ్రామపెద్దలు ఈడిగిసాయులుగౌడ్ ,లాల్‌రెడ్డి,తడకలశ్రీనివాస్‌రెడ్డి మహిపాల్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రెడ్డి,సంగమేశ్వర్, వడ్లవీరు.నాగార్జున రెడ్డి,బిచ్చన్న, రాములు, రాంచెంద్రిఅంజి,వెంకటయ్య,రాంరెడ్డి, వేణు, సాయి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఘనంగా బూర్గుల 126వ జయంతి వేడుకలు

షాద్‌నగర్,ప్రభాతవార్త,మార్చి 13 : హైదరాబాద్ మొదటి ముఖ్యమంత్రి, బహుభాషాకోవిదుడుబూర్గులరామకృష్ణారావు126వజయంతిని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. షాద్‌నగర్ పట్టణం లోనిఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న బూర్గు విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా కార్మికనేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్ర తొలి, చివరి ముఖ్యమంత్రి మన ప్రాంతంవారుకావడంమనకుగర్వకారణమని,ఆయనహయాంలో భూసీలింగ చట్టాన్ని తేవడంగొప్ప విషయమని అన్నారు. పట్టణకమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిఆధ్వర్యంలో బూర్గుల జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గిరిజన సంఘంనేత శ్రీను నాయక్, మాజీ జట్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాచార మౌనిక హరికృష్ణ గౌడ్, ఉద్యమకారులు శ్రీనాథ్, దిలీప్ కుమార్, జాంగారి నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి,కాశిరెడ్డిగూడ మాజీ సర్పంచ్‌శంకర్, తిరుపతయ్య, ఆంజనేయులు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, యాదయ్య, పాల్గొన్నారు.

ఘనంగా ధక్ష వార్శికోత్సవ వేడుకలు

జిల్లెడుచౌదరిగూడ,మార్చి13,ప్రభాతవార్త: చిన్నారుల చేసిన నృత్యాలు

కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రాష్ట్రనేత కార్తీక్‌రెడ్డి

శంషాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:

కవయిత్రి మొల్లమాంబ జయంతివేడుకలను శంషాబాద్‌మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడు కోనమోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ టిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు రాజేంద్రనగర్ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మొల్లమాంబ చిత్రపటానికి నివాళులు అర్పించారు. శంషాబాద్‌లో కుమ్మరిసంఘం భవననిర్మాణానికి నిధులుకేటాయిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారు. దీంతోపాటు ఆమెవిగ్రహం ఏర్పాటుకు అవసరమైనస్థలాన్ని కేటాయించడానికి అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. అనంతరం టిఆర్ఎస్‌పార్టీ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి మొల్లమాంబచిత్రపటానికి నివాళులు అర్పించి కుమ్మరిసంఘంనాయకులకు శుభాకాంక్షలుతెలిపారు. అందరూకలిసికట్టుగా ఏకతాటిపై ఉండి భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని సూచించారు. తనవంతు సహాయసహకారాలు అందజేస్తానని స్పష్టంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సుష్మా మహేందర్‌రెడ్డి, గణేష్ గుప్తా,దూడల వెంకటేష్‌గౌడ్,కోడిగంటి చంద్రారెడ్డి,నీరటి రాజూముదిరాజ్,రాపోలు పెంటన్న,వెంకటేష్, కొనమోల భారతమ్మ,చేవెళ్ల ప్రసాద్, కుమ్మరిసంఘం టౌన్ అధ్యక్షుడు నరేష్‌కుమ్మరి, శేఖర్ బాలరాజు కోశాధికారి కోణమొల్ల దేవేందర్ సలహాదారు, మహేష్‌బాబు, కె.కుమార్,శ్రీకాంత్,రమేష్,పాండు,భరత్,సత్తయ్య,షాములు పెదిరిపాటి మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనుచితవ్యాఖ్యలపై హెచ్చరిక

చేవెళ్ళ, మార్చి 13, ప్రభాతవార్త:

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి భీంభరత్ హెచ్చరించారు. గురువారం చేవెళ్లలో విలేకరులతో సమావేశంలో స్పీకర్ దళితుడైనందుకు బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి అహంకారపు మాటలు మానుకోవాలని, స్పీకర్‌పై బెదిరింపులుకుపాల్పడటం సరికాదన్నారు.స్వార్థప్రయోజనాలకోసం గవర్నర్ నరసింహన్ కాళ్ళుమొక్కినవాళ్ళు, ఇప్పుడు అధికారాన్నికోల్పోయాకమాత్రం ప్రజాస్వామ్యవ్యవస్థను అవమానించడమేపనిగా పెట్టుకున్నారన్నారు.రాష్ట్రంలో అత్యున్నతపదవుల్లో ఒకటైన స్పీకర్‌పదవిని అవమానించడం సరికాదన్నారు. స్పీకర్‌ను అవమానిస్తేమాత్రం ఊరుకునేదిలేదని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, దళితనేతలపై మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి భీంభరత్ హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్య

నృత్యం చేస్తున్న విద్యార్థులు

నవాబుపేట, మార్చి 13, ప్రభాతవార్త:

ప్రభుత్వపాఠశాల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తహశీల్దార్ జయరాం అన్నారు. గురువారం మండలపరిధిలోని పులుమామిడి ప్రాథమికపాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధనను విద్యావంతులైన అర్హులైన ఉపాధ్యాయుల ద్వారా జరుగుతుందని అన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంపిడివో అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాల్లో విద్యాభ్యాసంచేసినవారు ఉన్నతస్థాయిల్లో ఉన్నారని అన్నారు. సరైనపద్ధతిలో సద్వినియోగం చేసుకుంటే సత్ఫలితాలు సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యవిన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, కళ్యాణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మనిషి సామర్థ్యం కలిగి ఉంటాడు

-హెచ్ఎం మధు

పూడూరు, మార్చి 13, ప్రభాతవార్త:

చదువుతోనే మనిషి ప్రపంచాన్ని జహించే సామర్థ్యం కలిగి ఉంటాడని, అందుకు అనుగుణంగా ప్రతిఒక్క విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదివి తమ జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయులు మధు పేర్కొన్నారు. గురువారం పూడూరు మండలపరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలనదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగాజరిగిన ముగింపుసమావేశంలో ఆయనమాట్లాడుతూ విద్యార్థులకు తమ గురుతరబాధ్యతలు తెలుసుకోవటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచిభవిష్యత్తు ఉంటుందని, సమాజంలో పెద్దలపట్ల గౌరవంగామెలిగినవారికి మంచిగుర్తింపు ఉంటుందని వివరించారు. తల్లిదండ్రులు తమపిల్లల చదువులపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసెస్, ఉపాధ్యాయులు అనూష, హరీష్, రాజు, సుభానయ్య, విఠల్, శ్రీకాంత్, దాత మొర్రి అనీల్ తదితరులు పాల్గొనగా, కలెక్టర్‌గా బిందు, డిఇఓగా ఆకాంక్ష, ఎంఇఓగా మనోహర్, ప్రధానోపాధ్యాయులుగా ఫరన్, ఉపాధ్యాయులుగా అవంతిక, వీణమాధురి, సంజీవ్, ధీక్షిత్, హర్షవర్ధన్, అర్చన, రిత్వికలు విధులను నిర్వహించారు.

మండల విద్యాధికారిగా ఆర్.కమలాకర్

శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త:

శామీర్‌పేటమండల విద్యాధికారిగా ఆర్.కమలాకర్ నియమితులయ్యారు. బొమ్మరాసిపేట్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ కమలాకర్‌ను అదనంగ శామీర్‌పేటమండల విద్యాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉతర్వులు జారీచేసింది. డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణనుంచి ఆయనను ఎంఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినాయి. పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

నర్సరీలలో మొక్కలు ఆరోగ్యంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలి

-ఎంపిఓ భాస్కర్‌గౌడ్

కుల్కచర్ల, మార్చి 13, ప్రభాతవార్త:

నర్సరీలలో మొక్కలు ఏపుగా ఆరోగ్యంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు ఎంపిఓ భాస్కర్‌గౌడ్ సూచించారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని బన్నవెల్కిచర్ల గ్రామపంచాయతీని ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీలో పలు రికార్డులు పరిశీలించిన ఆయన నర్సరిని కంపోస్టు షెడ్డు మోరీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో ఉన్న పిచ్చిమొక్కలు తొలగించి మొక్కలకు సమృద్ధిగా నీరు అందించి మొక్కల పెరుగుదలకు కృషిచేయాలని అన్నారు. తడి పొడి చెట్ల ు వేరువేరుగా కంపోస్ట్ షెడ్డులో వేయించాలని మోరీలలో ఎక్కడ నీరు నిల్వ లేకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య ప నులు సక్రమంగా చేయించాలన్నారు. వేసవికాలం వస్తున్న సందర్భంగా ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని ఎక్కడైనా వాటర్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులుచేయించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి జహంగీర్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

జనావాసాల మధ్య మురుగునీటి గుంటలు

-పందులకు, దోమలకు ఆవాసాలు..
-పొంచి యున్న విషజ్వరాలు..
-పర్యవేక్షణ లేక పడకేసిన పారిశుద్ధ్యం..

బొంరాస్‌పేట్, మార్చి 13, ప్రభాతవార్త:

పారిశుధ్య సమస్య పరిష్కారం కోసం ఎప్పటి కప్పుడు ప్రభుత్వాలు పలుపథకాలు ప్రవేశపెడుతున్న అవి క్షేత్రస్థాయిలో అమలుచేయాల్సిన అధికారుల నిర్లక్ష్యంవల్ల నీరుగారుతున్నాయి. అందుకు ప్రత్యక్షనిదర్శనం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యవ్యవస్థ. మండల కేంద్రంలో మురుగుకాల్వలు లేక ప్రధాన రహదార్ల పైనేకాకుండా పలువీధుల్లో మురుగునీరు పరుగులు పెడుతుంది. దీంతో పలువీధుల్లో జనావాసాల మధ్యనే మురుగునీరుచేరి మురుగుకుంటలు దర్శనమిస్తున్నాయి. ఈమురుగు కుంటలు పందులకు, దోమలకు ఆవాసయోగ్యాలుగా మారాయి. పరిసర ప్రాంతవాసులకు ముక్కుపుటాలదిరేలా భరించలేని దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో ప్రజలు తరచూ విషజ్వరాల బారినపడుతున్నారు. మండలకేంద్రంలో 12వార్డులుండగ, దాదాపుగా 4వేల పైచిలుకు జనాభా ఉంటుంది. బొంరాస్‌పేట్ గ్రామ పంచాయతీగా ఏర్పడి దాదాపు60ఏళ్లదాటినా అభివృద్ధికి ఆమడదూరంగా ఉంది. ప్రభుత్వాలు మారుతున్న గ్రామపంచాయితీలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. పారిశుధ్య సమస్య నివారణకై శాఖాపరమైన చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించవలసిన పంచాయతీ శాఖాధికారులు ఇవేమీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో గ్రామపంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైన సంబంధితశాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతీలో అస్తవ్యస్తంగా నెలకొన్న పారిశుధ్య సమస్య నివారణకై మురుగు కాల్వలు నిర్మించి, ప్రజలు విషజ్వరాల బారినుండి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

11వ వార్డులోని కలాల్‌వాడిలో జనావాసాల మధ్య మురుగుకుంట

దళితులను అవమానించడం బిఆర్ఎస్ పనిగా పెట్టుకుంది

-షాద్‌నగర్ తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్
-షాద్‌నగర్‌లో మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న ఎస్సీ సెల్ నాయకులు

షాద్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త:

దళితులను అవమానించడమే బిఆర్ఎస్ పనిగాపెట్టుకుందని షాద్‌నగర్ తాలుకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలకు నిరసగా కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మాజీమంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పట్ల అనుచితవ్యాఖ్యలుచేస్తూ ఏకపక్షంగా సంబోధిస్తూ అసెంబ్లీసాక్షిగా బెదిరింపులకు పాల్పడిన జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులు బాగుపడితే ఓర్చుకోలేని దొరలపార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. దళితుల్లో కష్టపడి చదివి రాజకీయంగా అభివృద్ధిచెంది తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా కూర్చుంటే అగ్రవర్ణాలైన దొరలకు కంటగింపుగామారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత నాయకులను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రపన్నుతుందని అన్నారు. గతంలో భట్టి విక్రమార్క సీఎల్పీనాయకుడిగా ఉన్నప్పుడు అనేక అవమానాలకు గురిచేసిందని అన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని, తెలంగాణకు కాపలాకుక్కలా ఉంటానని చెప్పిన కెసిఆర్ దళితులను దగాచేశారని ఆరోపించారు. దళితులకు మూడెకరాలభూమి ఇస్తామని ఇవ్వలేదని, దళిత బంధు పేరిట ప్రజలకు తాకులాట పెట్టారని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు సింగపాక అనిల్‌కుమార్, నాగి సాయిలు, తాలుకానాయకుడు జాంగారి రవి, చిల్కమర్రి నర్సింలు, జాంగారి జంగయ్య, మహిపాల్, విక్రమ్, సింగపాగ రవి పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జర్నలిస్టులను అరెస్టుచేస్తారా?

-మహిళా జర్నలిస్టుల అరెస్టునుఖండించిన మాజీఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, మార్చి 13, ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జర్నలిస్టులు వార్తలను ప్రసారంచేస్తుంటే అప్రజాస్వామికపద్ధతిలో మహిళా జర్నలిస్టులు అని కూడా చూడకుండా అరెస్టులుచేస్తూ కాంగ్రెస్‌ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తుందని మాజీఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. రైతుబంధు నిధుల విడుదలలో అలసత్వం వహించడంపట్ల రైతు తమ ఆవేదనను వ్యక్తం చేసిన తీరును మహిళాజర్నలిస్టు రేవతి, తన్వియాదవ్‌లు తమ యూబ్యూట్ ఛానెల్‌లో ప్రసారంచేస్తే, వివరణ ఇవ్వాల్సిన ప్రభుత్వం జర్నలిస్టులను అరెస్టు చేయడం దురదృష్టకరమని, జర్నలిస్టుల అరెస్టు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి అరెస్టుచేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని అంజయ్యయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

ఉపాధిపనుల్లో అక్రమాలకు తావులేదు

షాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకంలో పనులు సక్రమంగా జరిగేలాచూడాలని డిఆర్డీవోపిడి శ్రీలత అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఉపాదిహామిభవనంలో 15వవిడత సామాజికతనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించగా, పర్యవేక్షణ అధికారిణిగా శ్రీలత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధిహామీపనుల్లో అవకతవకలు, ఆక్రమాలు జరగకుండాచూడాలని, అక్రమాలకుపాల్పడినట్లు తేలితే కఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అపర్ణ, ఎంపిఓ శ్రీనివాస్, ఏపివో వీరాసింగ్, ఎస్ఆర్‌పి రంజిత్ తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమపథకాలు

-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

మొయినాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:

అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం మొయినాబాద్‌మండలం మేడిపల్లిగ్రామంలో ప్రజాపాలనలోభాగంగా లబ్దిదారులకు రేషన్‌కార్డులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో ప్రజాప్రభుత్వంలో ప్రతిపేదవాడికి సంక్షేమపథకాలు అందుతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణరాష్ట్రం ఏర్పడిననాటి నుండి 11ఏళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క రేషన్‌కార్డు పంపిణీచేసిన పాపానపోలేదని, రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, నిరుపేదలకు రేషన్‌కార్డుల ప్రక్రియ మొదలుపెట్టిన తక్కువ సమయంలోనే అర్హులచేతికి రేషన్‌కార్డులు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదప్రజలకు అన్నివేళలా అండగా ఉంటుదన్నారు. ఆయనచేతులమీదుగా రేషన్‌కార్డులు, బియ్యం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్రసభ్యులు శాబాద్ దర్శన్, పిఎసిఎస్ చైర్మెన్ మందాడి చెంద్రారెడ్డి, మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ వినోద్‌కుమార్‌గౌడ్, సర్దానగర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మెన్ బోడ జంగయ్య, డైరెక్టర్లు, బిల్లపాటి సత్యనారాయణ, కావలి రమేష్‌ముదిరాజ్, మాజి పిఎసిఎస్ చైర్మెన్ కావలి యాదయ్య, ముదిరాజ్, మాజి ఎంపిటిసి పట్నం రాంరెడ్డి, జిల్లా మత్స్యకారులసంఘం చైర్మెన్ నారాయణపురం మహేందర్‌ముదిరాజ్, జిల్లా ఓబిసి వైస్‌చైర్మెన్ రేనట్ల రాజుగౌడ్, దూది ప్రవీణ్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు బోక్క వెంకట్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మహ్మద్ మిన్హాజోద్దిన్, మాధవపురం విజయ్‌రాజ్, నరేష్, యాదగిరిచారి, పార్టీనాయకులు మల్లేష్‌ముదిరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు పంపిణీచేసిన ఎమ్మెల్యే

శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

ప్రజాపాలనలోభాగంగా, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకర్‌పల్లి మండలం మొకిలగ్రామానికి చెందిన లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులను గురువారం పంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్తరేషన్‌కార్డులను అందజేస్తుందన్నారు. రేషన్‌కార్డ్ రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్‌బియ్యం వచ్చేలా అధికారులు కృషిచేస్తారన్నారు. అనంతరం లబ్దిదారులకు రేషన్‌బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మరక్షణకోసం కరాటే నేర్చుకోవాలి

శంకర్‌పల్లి, మార్చి 13, ప్రభాతవార్త:

మహిళలు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్‌బెల్ట్ సిక్స్ డౌన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత రవీందర్‌యాదవ్ అన్నారు. ఎల్‌బికే షార్ట్‌ఫిలిం డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరోసా షార్ట్‌ఫిలిం గ్రూప్ సభ్యులను నటులను గురువారం అభినందించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ కరాటేతో పాటు చదువులోకూడా విద్యార్థులు బాగారాణించాలని తెలిపారు. మహిళల రక్షణకోసం షీటీం, పోలీసుయంత్రాంగం కూడా రక్షణ కల్పించేవిధంగా ఎన్నో చర్యలు తీసుకుంటుందన్నారు. నిందితులనుపట్టుకుని జైలుకు పంపడం కూడా జరిగిందని తెలిపారు. మహిళలకు పోలీస్ అండగా అనుక్షణం ఉంటుందని అలాగే మహిళలు కరాటేను తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్‌కుమార్ ప్రధాన కార్యదర్శి వేనేంద్రచారి షార్ట్‌ఫిలిం నటులు భవ్య, దీరు, జంగయ్య, అనిల్ కుమార్, హరీష్, ఇంద్రసేన, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆర్థికసహాయం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, ప్రభాతవార్త:

తాండూరు నియోజకవర్గం ఎంపిపిఎస్ సంగెంఖుర్దు ఉపాధ్యాయులు, విద్యార్థులు సొంతగ్రామానికి చెందిన, శివకుమార్,భాన ుప్రియ, దంపతుల కుమారుడు, వశిష్ట, హాస్పిటల్‌లో ఉన్నట్లు తెలుసుకుని సంగెంఖుర్దు వారు పొదుపుచేసుకున్న డబ్బులు అక్కడపనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు సతీదేవి,ఉపాధ్యాయులు,పరమేష,జయశ్రీ,స్కూవెంజర్ అంజమ్మలు రూ.2500 ఆర్థికసహాయం చేశారు.బాబు తొందరగాకోలుకోవాలని దేవుని ప్రార్థించారు.

విద్యాసంస్థలు సిపిఆర్ శిక్షణాకార్యక్రమాలను నిర్వహించాలి

-ఇఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్‌లో దేశంలోనే మొదటిసారిగా రిససిటేషన్ అకాడమీ ఏర్పాటు
-ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్

రిససిటేషన్ అకాడమీని ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, పాల్గొన్న ఇఎంఎల్‌సి రీసెర్చ్ డైరక్టర్ జివిరమణారావు

శామీర్‌పేట, మార్చి 13, ప్రభాతవార్త:

అన్ని విద్యాసంస్థలు సిపిఆర్ శిక్షణాకార్యక్రమాలను నిర్వహించాలని, ఇఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్‌లో దేశంలోనే మొదటిసారిగ రిససిటేషన్ అకాడమీని ప్రారంభించటం ప్రశంసనీయమని రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటమండలం దేవరయాంజాల్‌లోని ఇఎంఆర్ఐలో రిససిటేషన్ అకాడమీకి ఆయనవిచ్చేసి ప్రారంభించారు. ఇఎంఆర్ఐ జిహెచ్ఎస్ క్యాంపస్‌లో లీడర్‌షిప్ వర్క్‌షాపు నిర్వహించబడింది. దీనిపై ప్రపంచవ్యాప్తంగ కార్డియాక్ అరెస్ట్ సర్వైవల్ రేట్‌లను పెంచటానికి గోల్డ్ స్టాండర్డ్‌గా గుర్తించబడిన గ్లోబల్ రిససిటేషన్ అలయన్స్(జిఆర్ఎ) 10దశల అమలుకుమద్దతుగా రూపొందించబడింది. సమర్దవంతంగ అమలుచేయటానికి 2030నాటికి దేశంలోని లక్ష ప్రాంతాల్లో కార్డియాక్ అరెస్ట్ కేసులలో 2శాతంనుంచి 10శాతంవరకు రిటర్న్స్ ఆఫ్ స్పాంటేనియస్ సర్క్యులేషన్ మెరుగుపడుతుందని ఆర్ఎఐ విశ్వసిస్తుంది. రిససిటేషన్ అకాడమీ దేశంలో ఆకస్మికకార్డియాక్ అరెస్ట్‌లలో(ఎస్‌సిఎ) మనుగడ రేటును మెరుగుపర్చటం లక్ష్యంగాపెట్టుకుంది. దేశంలో 1.2మిలియన్ల ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్‌లు నమోదు అయినట్లు ఇఎంఆర్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ రకమైన అకాడమీ దేశంలోనే మొదటిదని, పునరుజ్జీవశిక్షణలో శ్రేష్టతకు అంకితం చేయబడిందన్నారు. అటువంటి 30అకాడమీలు ఉన్న ప్రపంచంలోని ఇతరదేశాలలో చేరటం జరిగిందన్నారు. ఇఎంఆర్ఐలో ఎమర్జెన్సీ మెడిసిన్ లర్నింగ్ సెంటర్ (ఇఎంఎల్‌సి) అండ్ రిసర్చ్ డైరక్టర్ డాక్టర్ జి.వి.రమణారావు ప్రారంభంలో స్వాగతోపన్యాసం చేశారు. ఇప్పటివరకు ఇఎంఆర్ఐ ద్వారా నిర్వహించబడుతున్న 108అత్యవసర అంబులెన్స్ సేవలు 30కోట్లకు పైగా అత్యవసర పరిస్థితులకు హాజరైనట్లు వివరించారు. 80లక్షలమంది ప్రాణాలను కాపాడినట్లు వివరించారు. వారిని అంబులెన్స్‌లోనే 7.5లక్షల డెలివరీలకు సహాయంచేయటం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, ఎండి ఎన్‌హెచ్ఎం, సిఇఓ ఆరోగ్యశ్రీట్రస్ట్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ జాతీయ సగటుతో పోలిస్తే తెలంగాణలో అంబులెన్స్ లభ్యత మెరుగ్గా ఉందని అన్నారు. ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ప్రతి లక్ష మందికి ఒక బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ నిష్పత్తిని సిఫార్సు చేస్తున్నప్పటికీ తెలంగాణలో ప్రస్తుతం ప్రతి 64,500మందికి ఒక అంబులెన్స్ ఉందన్నారు. ప్రతి 50వేల మందికి ఒక అంబులెన్స్‌కు ఈ నిష్పత్తిని మరింత మెరుగుపర్చటం లక్ష్యం అని అన్నారు. రోగి ఫలితాలను మెరుగుపర్చటానికి గోల్డెన్ ఆవరణలో ట్రామా కేర్ డెలివరీ చేయవలసిన కీలకమైన అవసరాన్ని సీనియర్ అదికారి వివరించటం జరిగిందన్నారు. ప్రపంచ బ్యాంకు మద్దతుతో అత్యవసర వైద్యప్రతిస్పందన సామర్థ్యాలను బలోపేతంచేసే లక్ష్యంతో 100ట్రామాకేర్ సెంటర్‌లను ఏర్పాటు చేయటం ద్వారా తెలంగాణ తన ఆరోగ్యసంరక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చటానికి కృషి చేస్తుందన్నారు. 50వేలమంది పౌరులతో పాటు రాష్ట్రంలోని పోలీసుసిబ్బంది అందరు ప్రాణాలను రక్షించేపద్ధతుల్లో శిక్షణ పొందారని, సిపిఆర్‌లో శిక్షణ, అవగాహన ప్రాముఖ్యత ప్రదానం అన్నారు. వివిధదేశాలనుంచి పలువురు అధ్యాపకులు, ఇఎంఆర్ఐ ప్రముఖులు, పలువురు ప్రముఖవైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వైఫల్యాలపై అవగాహన కల్గి ఉండాలి

ఘట్‌కేసర్, మార్చి 13, ప్రభాతవార్త:

ఆధునికసమాజంలో చెడు ఆహారపు అలవాట్లకారణంగా కిడ్నీరోగులు పెరిగిపోతున్నారని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్యకేంద్రంలోని డయాలసిస్ వార్డులో వైఎస్‌రెడ్డిట్రస్ట్ ఆధ్వర్యంలో కిడ్నీరోగులకు పండ్లు పంపిణీచేశారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డితో